STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సంపుటి : 18 సంచిక : 221 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 20 ఏప్రిల్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

# స్లాట్‌తో రిజిస్ట్రేషన్

- రాష్ట్రమంతా అమలుకు రిజిస్ట్రేషన్ల శాఖ ప్రణాళిక
- పైలట్ ప్రాజెక్టులో మంచి ఫలితాలు రావడమే కారణం
- ఒక కార్యాలయంలో రోజుకు 48 లావాదేవీలు పూర్తి

**సమయం న్యూస్, హైదరాబాద్:** స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పైలట్ ప్రాజెక్టుగా అమలుచేస్తున్న స్లాట్ విధానం మంచి ఫలితాలను ఇస్తోందని అధికారులు అంచనాకు వచ్చారు. గతంలో దస్తావేజులు తీసుకుని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి, కావాల్సిన ఆధారాలన్నీ పరిశీలించుకుంటే రిజిస్ట్రేషన్ ఎప్పుడనేది తేలేది కాదు. ఫలానా రోజున రావాలని అధికారులు చెబితే చెట్ల కిందనో.. కార్యాలయం ముందో గంటలకొద్దీ వేచి చూడాల్సి వచ్చేది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ విధానం ఇందుకు భిన్నం. ఒకసారి ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకుంటే కంప్యూటర్ కేటాయించిన సమయానికి వెళితే లావాదేవీ పూర్తవుతోంది. అందుకే వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా 122 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని

తరువాయి 2లో




## 22న... ఇంటర్ ఫలితాలు

**సమయం న్యూస్, హైదరాబాద్:** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల ఫలితాలు మంగళవారం వెల్లడికానున్నాయి. ఆ రోజు ఇంటర్ బోర్డు కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేస్తారని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు 9.50 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. www.tgbie.cgg.gov.in అనే ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌తోపాటు www.eenadu.net, www.eenadupratibha.net ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చని కార్యదర్శి సూచించారు.

# యువతకు జపాన్‌లో ఉద్యోగావకాశాలు

- సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో రెండు సంస్థలతో టామ్‌కామ్ ఒప్పందం
- రాష్ట్ర అభివృద్ధికి జపాన్‌లోని తెలంగాణ వాసులు ముందుకు రావాలి
- సొంతూరు అభివృద్ధి చేసుకుంటే ఆ ఆనందమే వేరు
- జపాన్ తెలుగు సమాఖ్య సమావేశంలో ముఖ్యమంత్రి పిలుపు



2లో

## 75 ఏళ్ల.. నవయువ నాయకుడు

- 15 ఏళ్లు సీఎంగా.. 15 ఏళ్లు ప్రతిపక్షనేతగా ప్రస్థానం
- తెలుగు రాష్ట్రాల అభివృద్ధిపై చెరగని సంతకం
- దార్శనికత, సాంకేతికత మేళవించిన నేత
- నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం



2లో




# మెగా డీఎస్సీ ప్రకటన నేడే

- ఉదయం 10 గంటల నుంచి పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో సమాచారం
- 'ఎక్స్'లో షెడ్యూల్ విడుదల చేసిన మంత్రి లోకేశ్
- రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

**సమయం న్యూస్, అమరావతి:** మెగా డీఎస్సీ 2025 నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ ఆదివారం విడుదల చేయనుంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయనుంది. మెగా డీఎస్సీ షెడ్యూల్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శనివారం 'ఎక్స్' ద్వారా విడుదల చేశారు. 'ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ కల సాకారమవుతోంది. మ్యానిఫెస్టోలోని కీలక

తరువాయి 2లో

## హైదరాబాద్ ఎమ్మెల్సీ పోలింగ్‌కు దూరం

- భారాస ప్రజాప్రతినిధులకు విప్ జారీ చేస్తాం
- నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం
- పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**సమయం న్యూస్, హైదరాబాద్:** హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు భారాస దూరంగా ఉంటుందని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించారు. పోలింగ్‌ను బహిష్కరిస్తామని.. ఎవరూ హాజరు కావొద్దంటూ పార్టీ తరఫున విప్ కూడా జారీ చేస్తామని వెల్లడించారు. ఎవరైనా ధిక్కరిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తమకు బలం లేదు కాబట్టే అభ్యర్థిని పోటీలో నిలపలేదన్నారు. భారాస రజతోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే భారీ బహిరంగ సభ ఏర్పాట్లు, నగరం నుంచి జన

తరువాయి 2లో



### అయోధ్యలో ఆలయ ప్రదక్షిణకు అతిపెద్ద సొరంగ మార్గం

- భక్తుల రద్దీని నివారించేందుకే

**భారత్:** అయోధ్యలో రామయ్య దర్శనానికి వచ్చే భక్తుల రాకపోకలను మరింత సులభతరం చేయడానికి 80 మీటర్ల పొడవున్న ఓ సొరంగాన్ని సిద్ధం చేశారు. ప్రదక్షిణ చేసుకునే భక్తులు, ఆలయానికి

తరువాయి 2లో



## నాలుగున్నరేళ్లలో అల్లోపతి ఔషధాల నుంచి బయటపడ్డా




- మితాహారం, సరైన నిద్రతో ఎంతో మేలు: అమిత్ షా

2లో

## గాజా గజగజ..

- 48 గంటల్లో 90 మంది మృతి

2లో



# యువతకు జపాన్‌లో ఉద్యోగావకాశాలు

హైదరాబాద్ : తెలంగాణ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) జపాన్‌లోని రెండు ప్రముఖ సంస్థలైన టెర్న్, రాజ్ గ్రూప్‌లతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలతో హెల్త్ కేర్‌తో పాటు ఇతర రంగాల్లోనూ సహకారం విస్తరించనుంది. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం శనివారం ఆ రెండు సంస్థల ప్రతినిధులతో తొలుత చర్చలు జరిపింది. తెలంగాణలో నైపుణ్యమున్న నిపుణులకు జపాన్‌లోని అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ నియామకాలు చేపడుతోంది. టామ్‌కామ్‌తో ప్రస్తుతం పనిచేస్తున్న రాజ్ గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ. రానున్న 12 ఏళ్లలో ఈ రెండు సంస్థలు దాదాపు 500 మందికి జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. ఆరోగ్యరంగంలో 200, ఇంజినీరింగ్‌లో 100, ఆతిథ్యరంగంలో 100, నిర్మాణరంగంలో 100 ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

*** డ్రైపోర్టుతో ఆటోమొబైల్ పరిశ్రమ విస్తరణ**

రానున్న రోజుల్లో హైదరాబాద్... అభివృద్ధిలో టోక్యో, న్యూయార్క్, లండన్‌తో పోటీ పడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అమరావతి, బెంగళూరు, ఢిల్లీ, చెన్నై పోటీ కానేకాదని స్పష్టం చేశారు. సొంతూరు అభివృద్ధి చేసుకుంటే ఆ ఆనందమే వేరుగా ఉంటుందని, తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలంగాణ ప్రజలు పాలుపంచుకోవాలని కోరారు. అవసరమైన సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. జపాన్‌లోని టోక్యో తరహాలో మూసీ నదీ తీర ప్రాజెక్టు అమలు చేస్తామంటే భాజపా, భారాస అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. జపాన్ పర్యటన సందర్భంగా శనివారం టోక్యోలో జపాన్ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు వెలుగుల పండగ సంబరాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

*** దిల్లీలో కాలుష్య సంక్షోభం...**

''టోక్యోలో కాలుష్యం లేదు. కాలుష్యంతో దిల్లీలో సంస్థలు, కార్యాలయాలు మూతపడుతున్నాయి. దిల్లీ నగరమే సంక్షోభంలోకి వెళ్తోంది. హైదరాబాద్‌ను ఆ స్థితికి రానీయం. అందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. నీళ్లు, సంస్కృతి ఉన్నచోట అభివృద్ధి, నాగరికత ఉంటుంది. నాలాల ఆక్రమణలు తొలగించాలి. చెరువుల్ని ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారు. చెరువు మధ్యలో కట్టిన నిర్మాణాలను తొలగించకుంటే ప్రకృతి క్షమించదు. టోక్యో, అమెరికా, లండన్, సియోల్‌లలో రివర్‌ఫ్రంట్‌లను పరిశీలించాం. నరేంద్ర మోదీ గుజరాత్‌లో సబర్మతి, ఉత్తర్‌ప్రదేశ్‌లో గంగానదీతీర ప్రాజెక్టులు పూర్తి చేశారు. ఇప్పుడు దిల్లీలో యమునానదీ ప్రాజెక్టు చేపడతామంటున్నారు. కానీ హైదరాబాద్‌లో మూసీ నదీ తీర ప్రాజెక్టు చేస్తామంటే భాజపా, భారాస అడ్డుకుంటున్నాయి'' అని సీఎం తెలిపారు.

*** రెండు సంస్థలతో టామ్‌కామ్ ఒప్పందం**

తెలంగాణ యువతకు నైపుణ్య శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రెండు జపనీస్ సంస్థలు ముందుకు వచ్చాయి. హెల్త్‌కేర్, నర్సింగ్, ఇంజనీరింగ్ టెక్నాలజీ, ఆతిథ్య, నిర్మాణ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా తెలంగాణ ఓవర్‌సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ(టామ్‌కామ్)తో ఇవి ఒప్పందం చేసుకున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో భాగంగా ఈటెర్న్(టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్), రాజ్‌గ్రూప్ సంస్థల ప్రతినిధులతో సీఎం నేతృత్వంలోని అధికారులు చర్చలు జరిపారు. టెర్న్‌గ్రూప్ సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్‌వర్కర్ రంగాల్లో అంతర్జాతీయ నియామకాలు చేపడుతోంది. రాజ్‌గ్రూప్ జపాన్‌లోని నర్సింగ్‌కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్‌తో పాటు టామ్‌కామ్‌తో కలిసి పనిచేసింది. కొత్త ఒప్పందంలో ఆరోగ్య, ఆరోగ్యేతర రంగాల్లోనూ సహకారాన్ని అందించనుంది. ఈ రెండు కంపెనీలు రానున్న రెండేళ్లలో తెలంగాణ యువతకు జపాన్‌లో దాదాపు 500 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. హెల్త్‌కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజనీరింగ్ రంగం (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)లో 100 ఉద్యోగాలు, ఆతిథ్య రంగంలో 100, నిర్మాణ రంగం(సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామగ్రి నిర్వహణ)లో 100 ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.

## మెగా డీఎస్సీ ప్రకటన నేడే

(మొదటిపేజీ తరువాయి)

హామీని నెరవేరుస్తూ 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఆదివారం ఉదయం 10 గంటలకు విడుదల కానుంది. అంకితభావం, అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకం ద్వారా పాఠశాలలు, కమ్యూనిటీల సాధికారతలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు. ఓర్పు, పట్టుదలతో ఎదురుచూసిన ఔత్సాహికులందరికీ ఆల్‌ది బెస్ట్' అని లోకేశ్ పోస్టు చేశారు. మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, సంబంధిత జీవోలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంచనున్నట్లు డైరెక్టర్ విజయరామరాజు తెలిపారు.

**రాష్ట్ర స్థాయిలో 259.. జోనల్ స్థాయిలో 2వేల పోస్టులు**

మెగా డీఎస్సీలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనుంది. వీటిలో జిల్లా స్థాయిలో 14,088, రాష్ట్ర, జోనల్ స్థాయిలో 2,259 పోస్టులున్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తులు, పురపాలక, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జువెనైల్ సంక్షేమ పాఠశాలల్లోని ఖాళీలకు జిల్లా స్థాయిలో నియామకాలు చేపడతారు. బధిర, అంధుల పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్, ఏపీ ఆదర్శ పాఠశాలలు, సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని పోస్టులను రాష్ట్ర, జోనల్ స్థాయిల్లో భర్తీ చేయనున్నారు. అన్ని రకాల ఎస్జీటీ పోస్టులు 6,599, స్కూల్ అసిస్టెంట్లు 7,487, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు రెండు కలిపి 14,088 పోస్టులున్నాయి. రాష్ట్ర స్థాయి పోస్టులు 259. జోన్1లో 400, జోన్2లో 348, జోన్3లో 570, జోన్4లో 682 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 13,192 ఖాళీలు ఉండగా.. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 881, జువెనైల్ పాఠశాలల్లో 15, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే బధిరులు, అంధుల పాఠశాలల్లో 31 పోస్టులు ఉన్నాయి. ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ పోస్టులకు పేపర్1గా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 60 మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 మార్కులు వస్తేనే అర్హత సాధించినట్లు పరిగణిస్తారు. ఇందులో అర్హత సాధిస్తేనే పేపర్2 మార్కులు లెక్కిస్తారు. ప్రిన్సిపల్, పీజీటీలకు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. టీజీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వెయిటేజీ 20 శాతం ఉంటుంది.

## అయోధ్యలో ఆలయ ప్రదక్షిణకు అతిపెద్ద సొరంగ మార్గం

(మొదటిపేజీ తరువాయి)

వచ్చే వారి మధ్య రద్దీ తలెత్తకుండా ఆలయానికి తూర్పు భాగంలో నేల మట్టానికి దాదాపు 15 అడుగుల దిగువన 80 మీటర్ల పొడవైన సొరంగాన్ని నిర్మించారు. ఈ సొరంగం గుండా ఒకేసారి 1.5 లక్షల మంది భక్తులు ఆలయ ప్రదక్షిణ చేయడానికి వీలు కలుగుతుంది. దేశంలో ఆలయ ప్రదక్షిణ కోసం నిర్మించిన అతి పెద్ద సొరంగం ఇదేనని అధికారులు చెబుతున్నారు. భక్తుల రద్దీని సులభంగా నివారించేలా సొరంగాన్ని రూపొందించామని ఎల్అండ్‌టీ ప్రాజెక్ట్ మేనేజర్ వినోద్ మెహతా తెలిపారు. ఈ సొరంగం ఆలయంలో ప్రవేశించేవారికి, ప్రదక్షిణ చేసేవారికి మధ్య రద్దీని నివారించడంలో సహాయపడుతుందని చెప్పారు. ప్రదక్షిణ కోసం 800 మీటర్ల పొడవైన గోడను నిర్మించే ప్రాజెక్టులో సొరంగం ఓ భాగమని వెల్లడించారు. అక్టోబరు నాటికి సొరంగం పనులు 100 శాతం పూర్తవుతాయని తెలిపారు.

## గాజా గజగజ..

(మొదటిపేజీ తరువాయి)

డెయిర్ అల్‌బలా: గాజాలో మరణమృదంగం మోగుతూనే ఉంది. గడచిన 48 గంటల్లో ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో 90 మంది మృతి చెందారని గాజా ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారు. మరోవైపు తమ అధీనంలో బందీగా ఉన్న అమెరికాఇజ్రాయెల్ పౌరుడు ఎడాన్ అలెగ్జాండర్‌కు సంబంధించి హమాస్ కీలక ప్రకటన చేసింది. అలెగ్జాండర్ ఎక్కడున్నాడో, ఎలా ఉన్నాడో తమకు తెలియదని పేర్కొంది. అతనికి కాపలాగా నియమించిన గార్డు చనిపోయి కనిపించాడని పేర్కొంది.

## స్లాట్‌తో రిజిస్ట్రేషన్

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేయాలని ఆ శాఖ భావిస్తోంది. ఈమేరకు ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టు అమలవుతున్న 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించిన లావాదేవీలను, ఎదురవుతున్న అవాంతరాలను, సాంకేతికపరమైన అంశాలను ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు.

**మూడు జిల్లాల పరిధిలో షిఫ్టుల విధానం**

రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల రిజిస్ట్రార్ల పరిధిలో షిఫ్ట్ విధానం అమలు చేసే ప్రణాళికలు ఉన్నాయి. ఈ మూడు జిల్లాల పరిధిలోని చాలా కార్యాలయాలకు రోజుకు సగటున 100 డాక్యుమెంట్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒక సబ్ రిజిస్ట్రార్‌కు 48 స్లాట్లు కేటాయిస్తుండగా ఎక్కువ సంఖ్యలో డాక్యుమెంట్లు వచ్చే కార్యాలయాలకు అదనపు సిబ్బందిని కేటాయించాలని భావిస్తున్నారు.

- ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒక షిఫ్ట్, మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి ఎనిమిది వరకు మరో షిఫ్ట్‌ను అమలు చేయడం ద్వారా పనిభారం తగ్గించడంతోపాటు ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయొచ్చన్న ఆలోచనతో ఉన్నారు.
- ప్రస్తుతం చంపాపేట, సరూర్‌నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏకీకృత విధానం విజయవంతంగా నడుస్తోంది. వీటిల్లో ఎక్కడ రద్దీ తక్కువగా ఉంటే అక్కడికి స్లాట్ బదలాయింపు ఆటోమేటిక్‌గా జరుగుతోంది. ఇదే విధానాన్ని ఫరూఖ్‌నగర్ షాద్‌నగర్, సంగారెడ్డిపటాన్‌చెరుఅమీన్‌పూర్, కుత్బుల్లాపూర్‌బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ అమలు చేయాలన్న ప్రణాళిక ఉంది.
- భూభారతి తరహాలో ఈస్లాట్ విధానాన్ని సైతం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి తేవడం ద్వారా పారదర్శకత, జవాబుదారీతనం, సేవల్లో వేగం పెరుగుతుందని రెవెన్యూ శాఖ భావిస్తోంది.

**కొత్త కార్యాలయాల నిర్మాణానికి కసరత్తు**

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖను బలోపేతం చేయడంపైనా ప్రభుత్వం దృష్టిసారించింది. ముందుగా మౌలిక సౌకర్యాల కల్పనను ప్రారంభించింది. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుండగా 38 సొంత, 106 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఏటా అద్దె రూపంలోనే రూ.4.32 కోట్లు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో వీలైనంత త్వరగా సొంత భవనాలను నిర్మించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యం విధించారు. దాంతో ఇప్పటివరకు 56 కార్యాలయాలకు భూముల కేటాయింపు పూర్తయింది. శామీర్‌పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణం దాదాపు పూర్తికావొచ్చింది.

## 75 ఏళ్ల నవయువ నాయకుడు

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు అంటేనే దార్శనికతకు మారుపేరు. దూరదృష్టితో అనేక సంవత్సరాల ముందుకు వెళ్లి ఆలోచిస్తారు.. అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారు.. అవసరమైన కార్యకలాపాలు రూపొందిస్తారన్నది ఆయనకున్న పేరు.. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చెరగనిది. 1995, 1999, 2014, 2024.. ఇలా సంవత్సరాలు గడిచిపోతుండొచ్చు కానీ, ఎప్పటికప్పుడు ఎలా ఆలోచించాలో అలా తనను తాను మార్చుకుంటారు. పాఠాలు నేర్చుకుంటూనే పాలనకు మెరుగులు దిద్ది, విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగు నేలను పరిపుష్టం చేసిన రాజకీయ, పాలనా దురంధరుడు. 75 ఏళ్లు నిండి.. 76వ ఏట అడుగు పెడుతున్నా నవ యువకుడిలా పని చేయగల సత్తా ఆయన సొంతం. తాజాగా జిల్లా కలెక్టర్ల సదస్సులో ఏకంగా 14 గంటల పాటు సమావేశం నిర్వహించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన శక్తిమంతుడు! దేశ రాజకీయ యవనికపై చెరగని సంతకం.. నారా చంద్రబాబునాయుడు!

**నాడు సైబరాబాద్.. నేడు అమరావతి**

ఆధునిక హైదరాబాద్ రూపశిల్పిగా చంద్రబాబు అప్పటి విజన్ ఇప్పుడు ఆ నగరాన్ని విశ్వవేదికపై నిలబెట్టింది. ఆధునిక ప్రపంచపు అధునాతన నగరంగా సైబరాబాద్ రూపుదిద్దుకుంది. విజన్ 2020 పేరుతో ఆయన భవిష్యత్తును ముందే ఊహించారు. అమెరికా వీధుల్లో 14 రోజుల పాటు ఫైళ్లు పట్టుకుని తిరిగారు. 1998లోనే హైటెక్ సిటీని ప్రారంభించారు. నాలెడ్జ్ ఎకానమీ రూపకల్పనకు అడుగులు వేశారు. ఔటర్ రింగు రోడ్డు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం రూపకల్పనకు కృషి చేశారు. అనేక ఐటీ కంపెనీలను ఆహ్వానించి, హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దారు. అనేక వేల మంది తెలుగు విద్యార్థులకు ఐటీ ఉద్యోగాలు వచ్చేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలే కీలకం. ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రమయింది. ప్రజలు ఆ అనుభవజ్ఞుడికే రాజధాని నిర్మించే అవకాశం ఇచ్చారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులున్న రాష్ట్రంలో అమరావతి రాజధానికి చంద్రబాబు కొత్త ఆలోచనలు చేశారు. భూసేకరణ కష్టతరమైన పరిస్థితుల్లో భూసమీకరణ అనే కొత్త మంత్రాన్ని జపించారు. ఒకటీ రెండూ కాదు ఏకంగా 30 వేల ఎకరాల భూముల్ని ఇచ్చేందుకు రైతులే ముందుకు వచ్చారు.

## 75 ఏళ్ల నవయువ నాయకుడు

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు అంటేనే దార్శనికతకు మారుపేరు. దూరదృష్టితో అనేక సంవత్సరాల ముందుకు వెళ్లి ఆలోచిస్తారు.. అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారు.. అవసరమైన కార్యకలాపాలు రూపొందిస్తారన్నది ఆయనకున్న పేరు.. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చెరగనిది. 1995, 1999, 2014, 2024.. ఇలా సంవత్సరాలు గడిచిపోతుండొచ్చు కానీ, ఎప్పటికప్పుడు ఎలా ఆలోచించాలో అలా తనను తాను మార్చుకుంటారు. పాఠాలు నేర్చుకుంటూనే పాలనకు మెరుగులు దిద్ది, విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగు నేలను పరిపుష్టం చేసిన రాజకీయ, పాలనా దురంధరుడు. 75 ఏళ్లు నిండి.. 76వ ఏట అడుగు పెడుతున్నా నవ యువకుడిలా పని చేయగల సత్తా ఆయన సొంతం. తాజాగా జిల్లా కలెక్టర్ల సదస్సులో ఏకంగా 14 గంటల పాటు సమావేశం నిర్వహించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన శక్తిమంతుడు! దేశ రాజకీయ యవనికపై చెరగని సంతకం.. నారా చంద్రబాబునాయుడు!

**నాడు సైబరాబాద్.. నేడు అమరావతి**

ఆధునిక హైదరాబాద్ రూపశిల్పిగా చంద్రబాబు అప్పటి విజన్ ఇప్పుడు ఆ నగరాన్ని విశ్వవేదికపై నిలబెట్టింది. ఆధునిక ప్రపంచపు అధునాతన నగరంగా సైబరాబాద్ రూపుదిద్దుకుంది. విజన్ 2020 పేరుతో ఆయన భవిష్యత్తును ముందే ఊహించారు. అమెరికా వీధుల్లో 14 రోజుల పాటు ఫైళ్లు పట్టుకుని తిరిగారు. 1998లోనే హైటెక్ సిటీని ప్రారంభించారు. నాలెడ్జ్ ఎకానమీ రూపకల్పనకు అడుగులు వేశారు. ఔటర్ రింగు రోడ్డు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం రూపకల్పనకు కృషి చేశారు. అనేక ఐటీ కంపెనీలను ఆహ్వానించి, హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దారు. అనేక వేల మంది తెలుగు విద్యార్థులకు ఐటీ ఉద్యోగాలు వచ్చేందుకు ఆయన చేపట్టిన సంస్కరణలే కీలకం.

ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రమయింది. ప్రజలు ఆ అనుభవజ్ఞుడికే రాజధాని నిర్మించే అవకాశం ఇచ్చారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులున్న రాష్ట్రంలో అమరావతి రాజధానికి చంద్రబాబు కొత్త ఆలోచనలు చేశారు. భూసేకరణ కష్టతరమైన పరిస్థితుల్లో భూసమీకరణ అనే కొత్త మంత్రాన్ని జపించారు. ఒకటీ రెండూ కాదు ఏకంగా 30 వేల ఎకరాల భూముల్ని ఇచ్చేందుకు రైతులే ముందుకు వచ్చారు. ఆధునిక జీవన, నిర్మాణ శైలితో ఈ నగరంతో పాటు నవ నగరాలు సమ్మిళితమయ్యేలా అమరావతికి ఆయన రూపకల్పన చేశారు. 2024 ఎన్నికల్లోనూ ప్రజలు అమరావతి నిర్మించే బాధ్యత చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి అప్పజెప్పారు. అందుకు అనుగుణంగా ఇప్పటికే టెండర్లు పిలిచి మే 2న ప్రధాని మోదీతో పునర్నిర్మాణ పనులకు జెండా ఊపిస్తున్నారు.

**విపత్తు నిర్వహణలో మేటి!**

విస్తృత కోస్తా తీరం ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు విపత్తులు పరిపాటి. పెను తుపానులు ఎన్నోసార్లు చుట్టుముట్టాయి. కోనసీమ ఉప్పెన సమయంలో అక్కడే ఉండి పరిస్థితులను చక్కదిద్దిన నాయకుడు చంద్రబాబు. హుద్‌హుద్ పెను తుపాను విశాఖను నిలువునా వణికిస్తే.. కొద్ది గంటల్లోనే అక్కడికి చేరుకుని రాత్రికి రాత్రే దగ్గరుండి సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు. అక్కడే బస్సులోనే ఉండి ఆ నగరాన్ని చక్కదిద్ది తిరిగి రాజధాని నగరానికి వచ్చారు. విపత్తు నిర్వహణ సంస్థను బలోపేతం చేసి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా తీర్చిదిద్దారు.

## హైదరాబాద్ ఎమ్మెల్సీ పోలింగ్‌కు దూరం

(మొదటిపేజీ తరువాయి)

సమీకరణపై గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నేతలతో శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎల్కతుర్తి సభకు జంట నగరాల నుంచి భారీగా తరలిరావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అక్టోబరులో పార్టీ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందన్నారు.

**17 నెలల్లో గ్రాఫ్ బాగా పెరిగింది..**

“17 నెలల్లో భారాస గ్రాఫ్ బాగా పెరిగింది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తుపానులా గెలుపు తథ్యం. గ్రేటర్ పరిధిలోని ఖైరతాబాద్, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవెళ్లలో ఉప ఎన్నికలు రావడం పక్కా. గ్రేటర్‌లో కాంగ్రెస్, భాజపా కంటే భారాస బలంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్న ఇంటి జోలికి వెళ్లని హైడ్రా.. పేదల ఇళ్లను మాత్రం కూలుస్తోంది. హైకోర్టు మొట్టికాయలు వేసినా తీరు మార్చుకోలేదు. హైడ్రా దెబ్బకు హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైంది. లక్షల మంది ఉపాధి కోల్పోయారు.

**రేవంత్ సర్కారుపై విచారణకు ముందుకు రాని మోదీ**

రాష్ట్రంలో అధికారంలోకి వస్తామంటూ భాజపా నేతలు కలలు కంటున్నారు. ఆ పార్టీకి ఎనిమిది మంది ఎంపీలున్నా కాంగ్రెస్‌పై ఒక్కమాట కూడా మాట్లాడటం లేదు. ఇద్దరు కేంద్ర మంత్రులున్నా.. ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి. హెచ్‌సీయూ భూముల తనఖాలో ఒక భాజపా ఎంపీ పాత్ర ఉందని నేనంటే.. అందరూ భుజాలు తడుముకుంటున్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌లపై ఈడీ ఛార్జ్‌షీట్ పెట్టినా రేవంత్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? మోదీ, రేవంత్‌రెడ్డిలది దృఢమైన బంధం కావడమే అందుకు కారణం. హెచ్‌సీయూ భూముల తనఖా విషయంలో ఆర్థిక అవకతవకలు జరిగాయంటూ సుప్రీంకోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్ కమిటీ నివేదిక ఇచ్చింది. దానిపై స్పందించి రేవంత్‌రెడ్డి సర్కారుపై విచారణ జరపడానికి ప్రధాని మోదీ ముందుకు రావడం లేదు'' అని కేటీఆర్ అన్నారు.

## నాలుగున్నరేళ్లలో అల్లోపతి ఔషధాల నుంచి బయటపడ్డా

దిల్లీ: తగినంత నిద్ర, మితాహారం, నీరు తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా తన ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకుంటున్నానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. వీటివల్ల జీవితంలో తానెంతో సాధించానని, నాలుగున్నరేళ్లలో అల్లోపతి మందులను పూర్తిగా విడనాడానని చెప్పారు. ప్రపంచ కాలేయ దినోత్సవ సందర్భంగా శనివారం దిల్లీలో ‘కాలేయం, పిత్తాశయ ఆరోగ్య రక్షణ సంస్థ’ (ఐఎల్‌బీఎస్) నిర్వహించిన కార్యక్రమంలో షా ప్రసంగించారు. యువత రోజుకు రెండు గంటలసేపు శారీరక శ్రమ, వ్యాయామాలు, ఆరు గంటలసేపు నిద్ర పోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందగలుగుతారని చెప్పారు. వీటిని పాటించడం ద్వారా తన పనితీరు, ఆలోచనలు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంలో గొప్ప గుణాత్మక మార్పు వచ్చిందని చెప్పారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపట్టిన ఉజ్వల యోజన, ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా కార్యక్రమాలు, స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు, మరుగుదొడ్ల ఏర్పాటుకు అమలు చేస్తున్న పథకాలు ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించినవని అమిత్ షా వివరించారు. కాలేయ ఆరోగ్యంపై వ్యంగ్యచిత్రమాలికను ఆయన ప్రారంభించారు. తనను ఉద్దేశించిన కార్టూన్లు సహా వ్యంగ్య చిత్రాలన్నింటినీ తాను ఆస్వాదిస్తానని తెలిపారు.



## ఘనంగా జై భీమ్ సమ్మిదన్ కార్యక్రమం

**నేరెడ్మేట్, ఏప్రిల్ 19, సమయం న్యూస్:** మల్కాజ్గిరి నియోజకవర్గం నేరెడ్మేట్ డివిజన్ లో జై భీమ్ జై భాపు జై సమ్మీదన్ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం గారి ఆదేశాల తో సంతోష్ కాలనీ, అంతయ్య కాలనీ, భాలాజీ కాలనీ జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంతన్న, చంద్రశేఖర్, 136 డివిజన్ అధ్యక్షుడు చిర్ర రాజలింగం, sr ప్రసాద్, P.. చంద్రశేఖర్, B, బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, BK శ్రీనివాస్, కుట్టి శ్రీను, ఇందిరా ప్రియదర్శిని, కపిల్, రాఘవన్, మహేష్ యాదవ్, యాది, రాజు, మహేష్ యాదవ్, మోహన్, సంతోష్, రేవంత్, సాయి టిక్కం, సాయి నరేష్, గోల్డి భాష, దేవేందర్, మహిళా నాయకురాలు ప్రభ, మైథిలి, కోటేశ్వరి, విజయలక్ష్మి, సుధా, రఘు, కృష్ణ వేణి మల్లిక తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ భవన్ లో వరంగల్ బహిరంగ సభ సన్నాహక సమావేశం

**అంబర్ పేట, ఏప్రిల్ 19: (సమయం న్యూస్):** ఈ నెల 27 న వరంగల్ లో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ బహిరంగ సభను ఉద్దేశించి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మరియు డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు ఆకుల మల్లేష్, నరేంద్ర ముదిరాజ్, దశరథ్, కాశి రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్, కాసోజీ సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాడ్మింటన్ ఎంపైర్ అభ్యర్థుల కొరకు దరఖాస్తు స్వీకరణ

క్రీడా ప్రతినిధి, ఏప్రిల్ 19, సమయం న్యూస్: తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వహించే జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి, నిర్వహించే పోటీల్లో ఎంపైరింగ్ బాధ్యతలు నిర్వహించడానికి నూతన అభ్యర్థులను నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కార్యదర్శి, టెక్నికల్ అఫీషియల్స్ కమిటీ బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కె. శ్రీమివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 నుంచి 29 ఏప్రిల్ 2025 వరకు కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాట్మెంటన్ అకాడమీ, గచ్చిబౌలి, హైదరాబాద్ జరగనున్నట్లు చెప్పారు. వయస్సు 21 నుంచి 35 లోపు ఉండాలని, ఏదైనా



బ్యాచిలర్ డిగ్రీ ఉండాలని తెలిపారు. టోర్నమెంట్ బాధ్యతలు ఇచ్చినప్పుడు ఆరోజు ప్రకారం గౌరవ వేతనం ఉంటుందనిచెప్పారు. ఆసక్తి ఉన్నవాళ్లు పేర్లు నమోదు చేసుకొనటానికి ఆఖరి తేదీ 22 ఏప్రిల్ ఉందని తెలిపారు. వివరాలు 9848015443 నంబర్లో సంప్రదించాలని కోరారు.

## ఉత్సాహంగా రన్ ఫర్ జీసస్

**మందమర్రి, ఏప్రిల్ 19 సమయం న్యూస్ :** క్రీస్తు విశ్వాసులు శనివారం పట్టణంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ ఉత్సాహంగా సాగింది. పట్టణం లోని సిఎస్ఐ చర్చి, అన్ని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ లో పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు. పట్టణంలోని దొర్ల బంగ్లా ప్రాంతం నుండి ప్రారంభమైన రన్ ఫర్ జీసస్ సిఎస్ఐ చర్చి వద్ద ముగించారు. ఈ కార్యక్రమానికి షాలోమ్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ ఏలీయా జెండా ఊపి, ఆనందోత్సాహాల మధ్య ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవ బంటు జేర్మీయా మాట్లాడుతూ, యేసు క్రీస్తు మరణం, 3వ రోజున మృత్యుంజయుడై తిరిగి లేచిన సందర్భంగా ఈ కార్యక్రమం ప్రతి ఏటా



నిర్వహిస్తున్నామన్నారు. యేసు ప్రభువు ప్రేమ, కరుణ, త్యాగం గురించి పురవీధులలో వివరిస్తు ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ర్యాలీలో క్రైస్తవులు ఉత్సాహంగా పాల్గొని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, యేసు కోసం పరుగెడదాం అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో పాస్టర్లు ఆనంద్, జూపాక సోల్మాన్, ముల్కల జాన్ ప్రసాద్, సంతపురి సునిల్, బత్తుల కిషోర్, కొండ రాజ రత్నం, కమల్ బాబు లు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై శివంపేట్ లో అవగాహన సదస్సు

- **సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు**
- **నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం**
- **ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు**
- **మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**



**శివంపేట్ ఏప్రిల్ 19 (సమయం న్యూస్) :** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శనివారం శివంపేట మండలం రైతు వేదికలో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ నగేష్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి,తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు., ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సదస్సులలో స్థానిక అధికారులు తాసిల్దార్ కమలాద్రి, పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, డిప్యూటీ ఎమ్మార్వో షఫీ, తెలంగాణ రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్క మల్ల మైసయ్య యాదవ్, సహాయకులు మిరియాల చంద్రశేఖర, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, మండల మాజీ సర్పంచుల పోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ కాంతారావు కమలాపూర్ సింగ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు కట్ట రోడ్డు గుంతలు కావడంతో
# సుమారు 2 లక్షల రూపాయలతో మరమ్మతులు

- **శివంపేట తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త...**



**శివంపేట్, ఏప్రిల్ 19 (సమయం న్యూస్):** శివంపేట్ మండల్ కేంద్రం తోటి పాటు గ్రామాలు పిలుట్ల, అల్లిపూర్, కొత్తపేట్, రత్నాపూర్, ఈ గ్రామ ప్రజలకు మరియు పలు తండాలకు మరియు మెదక్ జిల్లా కేంద్రానికి రోజు వందలాది వాహనాలు నిత్యం రద్దీగా ఉండే చెరువు కట్టపై గత సంవత్సరం కాలం నుంచి పెద్ద గుంతలు ఏర్పడి వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునారు. ఈ రోడ్డు వివిధ మండలోని వివిధ గ్రామలతో పాటు జిల్లా కేంద్రమైన మెదక్ కు ప్రధాన లింక్ రోడ్డు ఈ రోడ్డు పై గుంతలు ఏర్పాడి పలుమారు రోడ్డు ప్రమాదాలు జరిగినవి,ఇట్టి విషయమై వివిధ మండల్లాల మరియు పలు గ్రామ ప్రజలు,శివంపేట్ ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి, కి తెలియజేయడంతో ఆయన వెంటనే స్పందించి వారి సొంత నిధుల నుండి, రెండు లక్షల రూపాయల వెచ్చించి, పెద్ద చెరువు కట్టపై రోడ్డు మరమ్మతులు చేయిస్తున్నారు. పలు గ్రామ ప్రజలు పలు తాండ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు పబ్బ మహేష్ గుప్త ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి పిలుట్ల మాజీ సర్పంచ్ సులోచన నరసింహారెడ్డి శివంపేట్ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య తాజా మాజీ ఎంపీటీసీ గోవింద్ నాయక్ రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి పెద్ద గొట్టుముక్కుల తాజా మాజీ ఉపసర్పంచ్ నవీన్, మాజీ ఎంపిటిసి కేశ్య,కొత్తపేట్ శేఖర్ గౌడ్ అశోక్ సేటు చిక్కుడు బాలేష్ అల్లిపూర్ రామకృష్ణ, రాజు, శివంపేట్ వార్డు సభ్యులు ముయ్యడి సింహం వంజరి కొండల్ బసంపల్లి పోచ గౌడ్ పంబాల సంతోష్, కుంట రాజు మరియు సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్ దొడ్ల అశోక్, రమేష్ నాయక్ మోహన్ నాయక్, కిషన్ నాయక్ సురేష్ నాయక్ మరియు పీఎంజి యువసేన సభ్యులు తాండవాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నావపేట్ గ్రామంలోని ఐదు కుటుంబాలకి
# ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులు అందజేత

- **తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త..**





శివంపేట్ ఏప్రిల్ 19 (సమయం న్యూస్) : శివంపేట్ మండల్ నవాబ్ పేట్ గ్రామంలో సాబేర ఉన్నిసా బేగం,నరాల సహదేవ్, మేకల పోచయ్య, రగోజి ప్రశాంత్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు పాప మహేష్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 చొప్పున 20000 రూపాయలు ఆర్థిక సాయం తో పాటు ఒక నెలకు సరిపడ గల నిత్యవసర సరుకులు అందజేశారు అందజేశారు.

- **మెరుగైన చికిత్స కొరకు ఆర్థిక సాయం**

నవపేట్ గ్రామానికి చెందిన దుగూరు సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ లో కాలు విరిగినందున ఆ కుటుంబాన్ని పరా మర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధులనుండి 5000.వేల రూపాయలు మరియు ఒక నెలకు సరిపడా నిత్య అవసర సరుకులు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, నల్ల రవి గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఇంద్రేష్, మున్నూరు మల్లేష్, చీల వెంకటేష్, లంబాడి సరోజ, నరాల లక్ష్మయ్య గ్రామ నాయకులు నల్ల హరి గౌడ్, రంగ జనార్ధన్ గౌడ్, రామారం గోవర్ధన్ రెడ్డి సురకంటి గణేష్, రామారం మాధవరెడ్డి, సురకంటి మధు రెడ్డి, రంగరాజు గౌడ్, సురకంటి మల్లారెడ్డి, మునీగొండ మోహన్, రంగ మహేష్గౌడ్, షాపూర్ మహేష్, సురకంటి విజేందర్ రెడ్డి, రాంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఏనుగు నరేందర్ రెడ్డి, ఖలీల్, రంగా వినోద్ గౌడ్, ముజ్జు, లంబడి శ్రీకాంత్, మన్నె రాజు, పబ్బ సాయిరాం, చెంది మల్లేష్, చెంది శ్రీనివాస్, నరాల నాగరాజు, భాస్కర్ శర్వాణి బాలకిషన్, నరాల వెంకటయ్య, ఉప్పరి ఆంజనేయులు, ఉప్పరి రవి, మైపాల్ రెడ్డి, నర్సింగ్, దుగురు శివులు, దుగూర్ రాజు బండ ఆంజనేయులు,బండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవలం రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ్ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునేందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ్ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షిదాబాద్, మాల్డా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీవల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షిదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంటప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షిదాబాద్ భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ్ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

# భూ భారతితో రైతు భూములకు పూర్తి భరోసా

* **అవగాహన సదస్సులో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ ఏప్రిల్ 19 సమయం న్యూస్ :** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం) 2025 పై శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభించునుందని అన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించి న సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టాలు ప్రకారం అప్పిలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. గతంలో తహసిల్దారు పరిష్కరించే చిన్న చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని, వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయికి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని దీనివల్ల భూమికి సంబంధించిన చిన్న సమస్యలు మండల స్థాయిలోని సత్వరం పరిష్కారం అవుతాయని తెలిపారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచాలని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో అర్థం కాకుండా ఉండేదని అన్నారు. భూభారతిలో 4 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ధరణిలో సవరణకు, సమస్యల పరిష్కారానికి, కింది స్థాయి అధికారులకు ఎటువంటి అధికారాలు లేనందున వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండేవని, ఆరు నెలల క్రితం అధికారాలు విభజించడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగింద న్నారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ కనకయ్య, రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# గులాబి సైనికులు కదం తొక్కాలి...

* **చలో వరంగల్ సభను జయప్రదం చేయాలి..**
* **కెసిఆర్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి..**
* **స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి...**
* **ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**రాయపోల్, ఏప్రిల్ 19, సమయం న్యూస్ :** బిఆర్ఎస్ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27న జరిగే సభకు గులాబీ శ్రేణులు దండులా కదిలి రావాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలోని జిఎల్ఆర్ గార్డెన్ లో మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలలో వ్యతిరేకత వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ అస్తులు ప్రజలవి అని కాంగ్రెస్ పార్టీ సొత్తు కాదని, తెలంగాణ అస్తులను దోసేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. మళ్లీ బిఆర్ఎస్ కు మంచి రోజులు రాబోతున్నాయని కార్యకర్తలు ఆధైర్యపడొద్దని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలో గెలిచే వారికే టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను, వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకపోవాల్సిన అవసరం బిఆర్ఎస్ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ అంటేనే కరువుకు చిరునామా అని, దాచుకోవడం దోచుకోవడమే కాంగ్రెస్ నేతల నైజమన్నారు. ఎల్కతుర్తి రజతోత్సవ సభకు ప్రతి గ్రామము నుండి చీమలదండులా కదలాలని కోరారు. తెలంగాణలో భవిష్యత్తు బిఆర్ఎస్ దేనని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, తాజా మాజీ కోఆప్షన్ నెంబరు పర్వేజ్, తాజా మాజీ సర్పంచుల పోరం అధ్యక్షుడు వెంకట నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు వెంకట్ గౌడ్, రైల్వే బోర్డు నెంబర్ తాజామాజీ లక్ష్మారెడ్డి, రాష్ట్ర యువజన నాయకుడు హనుమాన్ల రాజిరెడ్డి, నాయకులు కల్లూరి శ్రీనివాస్, రాయపోల్ వివిధ గ్రామాల సర్పంచులు బేగంపేట్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ రాంచంద్రం గౌడ్, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

* **రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 సమయం న్యూస్:** యాసంగి 2024 25 వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వరిధాన్యం కొనుగోలు, సన్నబియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తుందని, సన్నబియ్యంకు కనీస మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనంగా బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఇందు కొరకు రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓఆర్ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించేందుకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హత కలిగిన రేషన్ కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలు, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలలో వాటర్ ట్యాంక్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని అందించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఓ కోమల్ రెడ్డిలతో కలిసి హాజరు కాగా, మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 3 లక్షల 31 వేల 935 మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 321 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటులో భాగంగా ఇప్పటి వరకు 209 కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రారంభించడం జరిగిందని, ఈ నెల 17వ తేదీ వరకు వరకు 337 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సన్నబియ్యం పంపిణీలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్దిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ ఉప తహశిల్దార్ స్రవంతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైతే మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

* **ప్రతి గింజను కొంటాం**
* **మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్ ఏప్రిల్ 19 సమయం న్యూస్ :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తీసుకు వచ్చిన ప్రతి గింజను కొంటామని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కరీంనగర్ జిల్లా మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బెజ్జంకి మండలం గుగ్గిల్ల, దాచారం, కల్లెపల్లి గ్రామాల్లో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల డిమాండ్ మేరకు వారి సౌకర్యార్థం మరిన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

* **సీఎంఆర్ చెక్కుల పంపిణీ**

బెజ్జంకి మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద 13వ విడతలో మండలానికి చెందిన 18 మందికి 5 లక్షల 56 వేల రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ రెడ్డి, లింగాల శ్రీనివాస్, బైరి సంతోష్, బైరి రాజేందర్, గూడెల్లి శ్రీకాంత్, కుమార్, మధుసూదన్, సం దీప్, పర్శ సంతోష్, పులి సంతోష్, రాజు, రావుల నర్సయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

* **ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళలకు ప్రాధాన్యం**

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు, మహాత్మా నగర్, రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్, ఇందిరానగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం ఆ క్రమంలోనే వ్యవసాయ రంగానికి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ మహిళా సంఘాలకు పెద్ద పీట వేస్తున్నదన్నారు. మహిళలు కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు మహిళా సంఘాలకు 50 శాతం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణా బాధ్యతలు అప్పగిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, జిల్లా సహకేంద్ర కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, తమ్మనవేణి రమేశ్ యాదవ్, గుంటి భూమయ్య, నగునూరి శ్రీనివాస్, ఎం.రవి, రెడ్డిగాని రాజు, కాత కొమురయ్య, కొమ్ము శ్రీనివాస్, కంది రవీందర్ రెడ్డి, వీణవంక రవి తదితరులు పాల్గొన్నారు.

* **ధరణి సమస్యలు భూ భారతితో పరిష్కారం**

రైతులు అనుభవిస్తున్న ధరణి బాధలను భూ భారతి తీరుస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధరణి చట్టంలోని లోపాలు, లొసుగుల వల్ల రైతులకు అన్యాయం జరిగిందని, ఏళ్లతరబడిగా రైతులు ధరణి బాధలు అనుభవించాస్తున్నార న్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం వల్ల ధరణి బాధలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతుల బాధలు తీర్చేందుకే భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని ఆయన వివరించారు. నిపుణుల సలహాలు, సూచనలు, సుదీర్ఘ సమీక్షల అనంతరమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వెల్లడించారు. భూ సమస్యలతో బాధపడే వారంతా చట్టాన్ని సద్వినియోగం చేసుకొని భూహక్కులు పొందాలని ఆయన కోరారు. ఈ విషయంలో అవసరమైన రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని ఆయన వివరించారు. భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు కోసం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ధరణిలో దొర్లిన తప్పులను ఇప్పుడు సవరించుకునేందుకు అవకాశం లభిందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయడానికి ముందు భూముల సర్వే ఉంటుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని, భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు. మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తామని తెలిపారు. భూ సమస్యల పరిస్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు. ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు ఉంటుందని వివరించారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం భూ భారతి కి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, తహసిల్దార్ ఫారూక్, అధికారులు సిబ్బంది, రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

* **ధాన్యం అమ్మకాల్లో మోసాలకు గురికావొద్దు**

రైతులు ధాన్యం అమ్మకాల విషయంలో మోసాలకు గురి కావొద్దని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం గన్నేరువరం మండలంలోని గన్నేరువరం, మాదాపూర్. హన్మాజీపల్లి, జంగపల్లి, గునుకుల కొండాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు. ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, బొడ్డు సునీల్, జి.అంజి, పి.సంజీవ్, వెంకటి, శ్రీకాంత్ గౌడ్, పరిపూర్ణచారి, మార్గం మల్లేశం, ప్రదీప్. గుంటుక లింగయ్య, రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

* **ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, అందులో భాగంగానే ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. శనివారం గన్నేరువరం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య పతేంద్ర భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉంచడమే కాకుండా అవసరమైన వసతులు కల్పిస్తున్నామన్నారు.

* **సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

మానకొండూర్ నియోజకవర్గానికి 13వ విడతలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 48.80 లక్షల రూపాయలు మంజూరయ్యాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. శనివారం గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండలానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 13 విడతలో గన్నేరువరం మండలానికి చెందిన 21 మందికి 5 లక్షల 93 వేల రూపాయలు మంజూరైనట్టు తెలిపారు. అలాగే బెజ్జంకి మండలంలోని 18 మంది లబ్ధిదారులకు రూ 5.56 లక్షలు, ఇల్లంతకుంట మండలానికి చెందిన 23 మందికి రూ.6.20 లక్షలు, తిమ్మాపూర్ మండలానికి చెందిన 48 మందికి రూ.12.42 లక్షలు, మానకొండూర్ మండలానికి చెందిన 47 మందికి రూ 12.33 లక్షలు, శంకరపట్నం మండలానికి చెందిన 24 మందికి రూ.6.36 లక్షలు మంజూరైనట్టు వివరించారు.



## వెల్దుర్తి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం

**వెల్దుర్తి ఏప్రిల్ 19,సమయం న్యూస్:** శనివారం వెల్దుర్తి మండల కేంద్రంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షుడు పడిగే దాసు ఆధ్వర్యంలో జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ రాగి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కర్రె వెంకటేశం, మాజీ ఎంపీటీసీ శివరాములు యాదవ్, మండల ఉపాధ్యక్షులు బాలకిషన్, మండల ప్రధాన కార్యదర్శిని మల్లేష్, నాగరాజు, నరసింహులు, బూతు అధ్యక్షులు శ్రీధర్, యాదగిరి, మహేష్ గౌడ్, మరియు సీనియర్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## నావపేట్ లోని ఐదు కుటుంబాలకి ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులు అందజేత

* **తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.**

**శివంపేట్ ఏప్రిల్ 19 ( సమయం న్యూస్) :** శివంపేట్ మండల్ నవాబ్ పేట్ గ్రామంలో సాబేర ఉన్నిసా బేగం, నరాల సహదేవ్, మేకల పోచయ్య, రగోజి ప్రశాంత్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు పాప మహేష్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5000 చొప్పున 20000 రూపాయలు ఆర్థిక సాయంతో పాటు ఒక నెలకు సరిపడ గల నిత్యవసర సరుకులు అందజేశారు అందజేశారు.

* **మెరుగైన చికిత్స కొరకు ఆర్థిక సాయం**

నవపేట్ గ్రామానికి చెందిన దుగూరు సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ లో కాలు విరిగినందున ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధులనుండి 5000. వేల రూపాయలు మరియు ఒక నెలకు సరిపడా నిత్య అవసర సరుకులు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, నల్ల రవి గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఇంద్రేష్, మున్నూరు మల్లేష్, చీల వెంకటేష్, లంబాడి సరోజ, నరాల లక్ష్మయ్య గ్రామ నాయకులు నల్ల హరి గౌడ్, రంగ జనార్దన్ గౌడ్, రామారం గోవర్ధన్ రెడ్డి సురకంటి గణేష్, రామారం మాధవరెడ్డి, సురకంటి మధు రెడ్డి, రంగరాజు గౌడ్, సురకంటి మల్లారెడ్డి, మునీగొండ మోహన్, రంగ మహేష్ గౌడ్, షాపూర్ మహేష్, సురకంటి విజేందర్ రెడ్డి, రాంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఏనుగు నరేందర్ రెడ్డి, ఖలీల్, రంగా వినోద్ గౌడ్, ముజ్జు, లంబడి శ్రీకాంత్, మన్నె రాజు, పబ్బ సాయిరాం, చెంది మల్లేష్, చెంది శ్రీనివాస్, నరాల నాగరాజు, భాస్కర్ శర్వాణి బాలకిషన్, నరాల వెంకటయ్య, ఉప్పరి ఆంజనేయులు, ఉప్పరి రవి, మైపాల్ రెడ్డి, నర్సింగ్, దుగురు శివులు, దుగూర్ రాజు బండ ఆంజనేయులు, బండ నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.




# వరంగల్ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్దాం

* **నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి**

జిన్నారం, ఏప్రిల్ 19 సమయం న్యూస్ : బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను భారీగా తరలి వెళ్లి విజయవంతం చేయాలని నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గడ్డపోతారం పులిగిల్ల ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిన్నారం మండలం, బొల్లారం, గడ్డపోతారం మున్సిపాలిటీల ముఖ్య కార్యకర్తల సమావేశం గడ్డపోతారం పులిగిల్ల ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి కొలాను బాల్ రెడ్డి, వెంకటేశం గౌడ్, సోమిరెడ్డి, తొంట అంజయ్య, పృథ్వీరాజ్, పార్టీ మండల అధ్యక్షుడు రాజేష్, స్థానిక మాజీ సర్పంచ్ ప్రకాశం చారి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కంగ్టిలో హోరా హోరీ కుస్తీ పోటీలు.

**కంగ్టి, 19ఏప్రిల్, (సమయం న్యూస్):** శ్రీ సిద్దేశ్వర జాతర సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం శ్రీ సిద్దేశ్వర ఆలయ ప్రాంగణంలో పోటీలు నిర్వహించారు. కర్ణాటక, మహారాష్ట్ర, ప్రాంతాల నుంచి మల్ల యోధులు తరలివచ్చి పోటీల్లో పాల్గొంన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
www.samayamdaily.net





# హెల్మెట్ ధరించు బాబూ !

## లేదంటే సీదా యమపురికే..

* రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత
* రోడ్డు ప్రమాదాలపై అవగాహన
* నిర్లక్ష్యం డ్రైవింగ్ తో ప్రాణాలు పోగొట్టుకుంటున్న యువత: బేగంపేట టిటిఐ

**సికింద్రాబాద్, ఏప్రిల్ 19, సమయం న్యూస్ :** హెల్మెట్ ధరించు బాబూ ! లేదంటే యమపురికే.. ట్రిపుల్ రైడింగ్ ప్రాణానికి రిస్క్ బాలకా !`యమ ధర్మరాజు వాహనదారులను హెచ్చరించాడు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని ఉల్లంఘనులను ఆపి వారికి కౌన్సింగ్ ఇచ్చాడు. హైదరాబాద్‌లోని బేగంపేటలో ఇలా శనివారం వినూత్న రీతిలో ప్రత్యేక డ్రైవ్ జరిగింది. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్, డీసీపీ ట్రాఫిక్ 1 రాహుల్ హెగ్డే ఆధ్వర్యంలో ట్రాఫిక్




ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సిబ్బంది, నిప్పాన్ ఎక్స్ప్రెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు భాగస్వాములయ్యారు. కార్యక్రమములో పంజాగుట్ట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బోస్ కిరణ్, ఎస్సై. భూమేశ్వర్ నిప్పాన్ ఎక్స్ప్రెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సుధీర్ నాయర్, కలిమి అలీ, ప్రియాంక, సిబ్బంది సుధాకర్, అనిల్, ఉదయ్ భాస్కర్ మరియు టిటిఐ బేగంపేట సిబ్బంది అయాన్, రాజేష్ కృష్ణ పాల్గొన్నారు.

# రైతుల కష్టాన్ని దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

* బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 సమయం న్యూస్: రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టింగ్ పేరుతో దోచుకుంటుందని బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి, బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు ఆరోపించారు. హాజీపూర్ మండలం పడ్తాన్ పల్లి, కర్ణమామిడి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం వారు బిజెపి కిసాన్ మోర్చా నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్ర వద్ద రైతుల ఎదుర్కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి 15 రోజులు దాటిన ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని ఆరోపించారు. రైతుల పండించిన దాన్యంలో ఎలాంటి తాలు తప్ప లేకున్నా తూర్పాల పేరుతో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు చేయడం ఆలస్యం కావడంతో అకాల వర్షాల వల్ల ఎక్కడ తమ ధాన్యం వర్షార్పణం అవుతాయని రైతులు ఆందోళన చెందుతున్న, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అదేవిధంగా రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని ఆరోపించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వెంటనే ఎలాంటి షరతులు లేకుండా, కట్టింగ్ లేకుండా ధాన్యంన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తమ్మిడి శ్రీనివాస్, పెద్దపల్లి పురుషోత్తం, మాధవరపు వెంకటరమణ రావు, ఎనగందుల కృష్ణమూర్తి, బియ్యాల సతీష్ రావు, గడ్డం స్వామిరెడ్డి, బొలిశెట్టి అశ్విన్, మడిపల్లి సత్యం, కొట్టే ప్రశాంత్, మారు వెంకట్ రెడ్డి, బొడ్డు తిరుపతి, జూపాక ధర్మయ్య లు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పర్యవేక్షణలో

# 5S విధానం, గంజాయి నిర్మూలనపై దృష్టి

**బోధన్ డివిజన్, 19 ఏప్రిల్, సమయం న్యూస్:** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., శనివారం రోజున బోధన్ డివిజన్లోని రుద్రూర్, కోటగిరి, వర్ని పోలీస్ స్టేషన్లను సందర్శించి పర్యవేక్షించారు. పోలీస్ స్టేషన్ల పనితీరు, సిబ్బంది కృషిని సమీక్షించడమే కాకుండా, రిసెప్షన్ సెంటర్లు, కంప్యూటర్ సిబ్బంది పనితీరును సవివరంగా పరిశీలించారు. కమీషనర్ 5S విధానం అమలు ఎలా జరుగుతోందో తెలుసుకున్నారు. వాహనాల పార్కింగ్ పరిస్థితులు పరిశీలించి, రోడ్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. గంజాయి నిర్మూలనకు కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎవరైనా బానిసలైతే వారికి కౌన్సిలింగ్ కల్పించాలని సూచించారు. నిరంతరం పటిష్టమైన నిఘా కొనసాగుతుందని చెప్పారు. సైబర్ మోసాలు, గేమింగ్ యాప్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ప్రజలు మోసపోకుండా ఉండేందుకు పోలీసు శాఖ చర్యలు తీసుకుంటోందని తెలి




పారు. ఈ పర్యటనలో బోధన్ ఏసిపి పి. శ్రీనివాస్, రుద్రూర్ ఎస్సై పి. సాయన్న, వర్ని ఎస్సై యు.మహేష్, కోటగిరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సమ్మెను విజయవంతం చేయండి

* సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య

**జిన్నారం, ఏప్రిల్ 19 సమయం న్యూస్ :** మే 20న నిర్వహించే కార్మిక సంఘాల సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య కోరారు. జిన్నారం మండలం ఖాజీపల్లి పారిశ్రామిక వాడలోని టిఐడిసి పరిశ్రమ వద్ద సమ్మె కరపత్రాన్ని కార్మికులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని కార్మిక, ఉద్యోగ, బ్యాంకు, వివిధ ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా సమ్మె జరగనున్నదని తెలిపారు. ఈ సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్ వలన కార్మికులకు, ఉద్యోగులకు ఎలాంటి ఉపయోగం లేదని, ఈ కోడ్ వలన కార్మికులు, ఉద్యోగులు ప్రశ్నించే హక్కును కోల్పోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కోడ్ పరిశ్రమల యాజమాన్యాలకు, పెట్టుబడిదారులకు ఉపయోగకరమని ఆయన విమర్శించారు. ఈ లేబర్ కోడ్ ను రద్దు చేసే వరకు కార్మిక సంఘాలు ఏకతాటి పైకి వచ్చి పెద్ద ఎత్తున పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భాస్కర్ రెడ్డి, సత్తయ్య, చంద్రశేఖర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు అనుమతి

* సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు అనుమతి
* సెక్టర్-3 సింగరేణి పాఠశాలలో బోధనకు అనుమతి మంజూరు
* ధృవీకరణ పత్రం జారీ చేసిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్
* ఈ ఏడాది నుంచి తరగతుల ప్రారంభం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 సమయం న్యూస్: సింగరేణి ప్రాంతంలో కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ తో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ తీసుకున్న ప్రత్యేక చొరవ సత్ఫలితానిచ్చింది. రామగుండం 2 ఏరియాలో గల సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టర్ 3 పాఠశాలలో సీబీఎస్ఈ బోధనకు అనుమతి మంజూరు చేస్తూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ శాఖ నుండి ఆ పాఠశాలకు శనివారం ధృవీకరణ పత్రం జారీ అయ్యింది. సింగరేణి విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశంతో ఏడాది క్రితం సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ సిబిఎస్ఈ వారిని సంప్రదించారు. సింగరేణి పాఠశాలలు అన్ని రకాల సౌకర్యాలతో, ల్యాబ్ లు, క్రీడ మైదానాలు విశాలమైన తరగతి గదులు వంటి వసతులతో ఉన్నాయని, తగిన అర్హతలు గల బోధనా సిబ్బంది సైతం ఉన్నందువల్ల కార్మికుల పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు ఈ పాఠశాలల్లో సీబీఎస్ఈ బోధనకు అనుమతించాలని కోరారు. దీనిపై గత ఏడాది డిసెంబర్ నెలలో సిబిఎస్ఈ అధికారుల బృందం రామగుండం 2 ఏరియాలో గల సింగరేణి ఉన్నత పాఠశాలను గత ఏడాది డిసెంబర్ లో, ఈ ఏడాది ఫిబ్రవరిలో సందర్శించి, అక్కడ గల వసతుల్ని పరిశీలించారు. సిబిఎస్ఈ బోధనకు ఈ పాఠశాల అనుకూలంగా ఉందని గుర్తించి, ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తూ, 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు సీబీఎస్ఈ తరగతులకు అనుమతులు ఇచ్చింది. దీంతో ఈ విద్యాసంవత్సరం నుంచి సెక్టర్ 3 సింగరేణి ఉన్నత పాఠశాలలో సీబీఎస్ఈ విద్యాబోధన ప్రారంభం కానుంది. సిబిఎస్ఈ బోధనతో సింగరేణి పాఠశాలలకు పూర్వవైభవం చేకూరనున్నదని కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ అభివృద్ధి కోసమే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు సిఎండి ఎన్ బలరాం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోనూ సీబీఎస్ఈ పాఠశాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకోనున్నట్లు సీఎండీ ఎన్ బలరామ్ తెలిపారు.

# ఐఎన్టిఎస్ఓ పరీక్షల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

**మందమర్రి, ఏప్రిల్ 19 సమయం న్యూస్:** దేశవ్యాప్తంగా నిర్వహించిన ఐఎన్టిఎస్ఓ పరీక్షల్లో పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి, అనేక బహుమతులు గెలుచుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో పాటు ఇటీవల జరిగిన నాసా ప్రాజెక్టో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ, పథకాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ, ఐఎన్టిఎస్ఓ పరీక్షల్లో పాఠశాల విద్యార్థిని కే వర్షిని ప్రథమ




బహుమతిగా సాధించగా, ద్వితీయం బహుమతి వి సాయి ఈశ్వర్, తృతీయ బహుమతి సిహెచ్ శ్రీమాన్, నాలుగో బహుమతి ఎస్ సాద్విన్, ఐదో బహు మతి బి శ్రీచరణ్, ఎన్ అనిక లు గెలు పొందగా, సుమారు 119 మంది విద్యార్థులు కన్సలేషన్ బహుమతులు, ప్రశంస పత్రాలు అందుకోవడం జరి గిందన్నారు. అదేవిధంగా దేశ వ్యాప్తంగా నిర్వహించిన నాసా ప్రాజెక్ట్ లో పాఠశాల విద్యార్థి మూడో బహుమతి సాధించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవిందరెడ్డి, రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్, కోఆర్డినేటర్లు నాగరాజ్, జయశ్రీ, డీన్ రవికుమార్, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, ఐఎన్టిఎస్ఓ ఇంచార్జ్ వీణ, నాసా ఇంచార్జ్ మమత లు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# బోధన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం

* 1000 డేస్ పై అవగాహన

**బోధన్ పట్టణం, ఏప్రిల్ 19, సమయం న్యూస్ :** ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ రాకాసిపేట్ సెక్టార్ల ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 1000 రోజులు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. గర్భధారణ ప్రారంభం నుంచి బిడ్డ రెండేళ్లు పూర్తి చేసుకునే వరకు పోషణ ముఖ్యం అనే అంశాన్ని సవివరంగా వివరించారు. కార్యక్రమంలో సిడిపిఓ పద్మ, మెడికల్ ఆఫీసర్ డా. విట్టల్ రాజు, సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీ టీచర్లు, గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు పాల్గొన్నారు. శాంతినగర్ అంగన్వాడీ కేంద్రంలో, రాచవ్వ - సుస్మిత నవీన్ దంపతుల కుమార్తె పూజిత దేవి (5 సంవత్సరాలు) ఫ్యాన్‌ను డొనేట్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# రుద్రూర్‌లో భూ భారతి కార్యక్రమం అధికారిక ప్రారంభం

* కలెక్టర్ ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**రుద్రూర్ మండలం, ఏప్రిల్ 19, సమయం న్యూస్ :** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), ఏసిపి శ్రీనివాస్ తదితరులతో కలిసి రుద్రూర్ మండలంలో భూ భారతి కార్య క్రమాన్ని శనివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు భూ భారతి ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశాలు, ప్రయోజనాలు, అమలు విధానాలపై సవివరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా భూసర్వే, రికార్డు స్పష్టత, డిజిటల్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ఉంది. గ్రామీణ ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ కార్మికుల పట్ల వివక్ష చూపడం దుర్మార్గం

*** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్**



మందమర్రి, ఏప్రిల్ 19 సమయం న్యూస్: వేసవి కాలంలో దంచి కొడుతున్న ఎండల తీవ్రతకు కాంట్రాక్టు కార్మికులు అల్లాడిపోతున్న అధికారులు మాత్రం ప్రాంతాలవారీగా కార్మికులను విభజిస్తూ, కార్మికుల పట్ల వివక్షను చూపించడం దుర్మార్గమని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. శనివారం సింగరేణి ఏరియాలోని సివిక్ మాస్టర్ పాయింట్ వద్ద సిఐటియు ఇచ్చిన పిలుపులో భాగంగా సివిక్ కార్మికులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే నినాదాన్ని అధికారులే పాటించకపోగా, ప్రాంతాలవారీగా కార్మికులను విడగొడుతూ, వివక్షను పాటించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. సింగరేణి ప్రధాన కార్యాలయం కొత్తగూడెంలో, ఇతర ప్రాంతాలలో గత పది రోజుల నుండి పని వేళలు మార్చినప్పటికీ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలో మాత్రం అందుకు విరుద్ధంగా, పని వేళలు మార్చకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకవైపు ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తు, తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని చెబుతున్న అధికారులు మాత్రం అవేవీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలు అంటే అధికారులకు ఇంత చులకన ఎందుకని, పని వేళలు మార్చి నంత మాత్రాన చేసే పని ఏమైనా తగ్గుతుందా, అయినా ఎందుకు ఈ కార్మికుల పైన అధికారులకు చిన్న చూపు అని ప్రశ్నించారు. ప్రతి పనిలో కాంట్రాక్టు కార్మికుని ప్రాధాన్యత ఉన్న, వారి ఆరోగ్యాలను కాపాడటంలో మాత్రం అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. ఈ ఎండల తీవ్రత వల్ల కార్మికులకు ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత అధికారులే వహించాలన్నారు. ఇప్పటికైనా ఏరియా జిఎం స్పందించి, కార్మికుల ఆరోగ్య దృశ్య పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పని వేళలు మార్చాలని కోరారు. లేని పక్షంలో కాంట్రాక్టు కార్మికులందరిని ఐక్యం చేసి, పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలకు సైతం పిలుపునిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తిరుపతి, చంటి, దేవేందర్, రమేష్, రాయమల్లు, దేవి, లక్ష్మి, అనిత లు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు చేయని కల్దుర్కి సొసైటీపై రైతుల ఫిర్యాదు

*** బోధన్ సబ్ కలెక్టర్ స్పందన**

**బోధన్ మండలం, ఏప్రిల్ 19, సమయం న్యూస్ :** బోధన్ మండలం నాగన్‌పల్లి గ్రామానికి చెందిన రైతులు శనివారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోను కార్యాలయంలో కలిసి రైతులు పండించిన పంట వరి ధాన్యం కొనుగోలుపై అధికారుల అలసత్వం గురించి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదులో, కల్దుర్కి సొసైటీ మరియు ఐకేపీ అధికారులు వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తెలిపిన ప్రకారం, సొసైటీకి సంబంధించిన వారు తమకు తెలిసిన వ్యక్తుల నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తుండగా, సీరియల్లో లేకపోయినా ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ అన్యాయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తే, "ధాన్యం కొనుగోలు చేయం" అంటూ బెదిరింపులకు గురవుతున్నామని రైతులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, సబ్ కలెక్టర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు తీసుకునేందుకు హామీ ఇచ్చారు. వరి ధాన్యం కొనుగోలులో అక్రమాలు, రైతుల హక్కుల కోసం కొనసాగుతున్న పోరాటం, అధికారుల స్పందన వంటి అంశాలు ఈ ఘటనలో ప్రధానంగా ఉన్నాయి.

# ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషి తోనే పెన్షన్ ఫండ్ పెంపునకు ఉత్తర్వులు

*** ఎంపీ వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం**



**మందమర్రి, ఏప్రిల్ 19 సమయం న్యూస్ :** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కృషితోనే సింగరేణి, కోల్ ఇండియా యాజమాన్యాలు బొగ్గు గని కార్మికుల పెన్షన్ ఫండ్ కు టన్ను బొగ్గు ఉత్పత్తికి 20 రూపాయలు జమ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ తెలిపారు. శనివారం పట్టణంలోని బి 1 క్వార్టర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతపురం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా రిటైర్మెంట్ కార్మికులు పెన్షన్ పెంపు కోసం పోరాడుతుండగా పెద్దపల్లి ఎంపీగా గెలుపొందిన గడ్డం వంశీకృష్ణ గత సంవత్సరం నుండి పార్లమెంట్లో పోరాటాలు చేస్తున్నారని, నేడు ఆయన కృషితోనే పెన్షన్ ఫండ్ పెరిగేలా సింగరేణి యాజమాన్యం సైతం టన్ను బొగ్గు ఉత్పత్తికి 20 రూపాయలు జమ చేయనున్నట్లు ఉత్తర్వులు జారీ చేయగా దీంతో సుమారు 140 కోట్ల నిధులు సీఎంపిఎఫ్ ట్రస్టుకు జమ కానున్నాయని తెలిపారు. ఇది కేవలం గడ్డం వంశీకృష్ణ పోరాటం వలన సాధ్యమైందన్నారు. కాకా వెంకటస్వామి సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు పెన్షన్ ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు. రిటైర్ కార్మికులకు కనీస పెన్షన్ పది వేల రూపాయలు ఇవ్వాలని గడ్డం వంశీకృష్ణ కేంద్రంపై ఒత్తిడి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, పుల్లూరి లక్ష్మణ్, గుడ్ల రమేష్, నేరువట్ల శ్రీనివాస్, పైడిమల్ల నర్సింగ్, గడ్డం రజిని, ఎర్ర రాజు, మంకు రమేష్, పాషా, జమీల్, యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, మాయా తిరుపతి, అర్జున్, జావిద్, సంతోష్, శ్రీనివాస్, ఖలీల్, రవి కిరణ్, సుజిత్, అన్వేష్, గణేష్ లు పాల్గొన్నారు.




## బహిరంగ మద్యపానం చేసిన యువకులకు కౌన్సిలింగ్...

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 సమయం న్యూస్:** జిల్లాలోని తాళ్ల గురుజాల పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ మద్యపానం చేసిన యువకులకు శనివారం బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ కౌన్సిలింగ్ నిర్వహించారు. తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారు మైసమ్మ గుడి ఏరియాలో బహిరంగ మద్యపానం చేస్తున్న మంటరి శ్రీకాంత్, కారుపాకల శ్రీకర్, ఆత్రం శ్రీకాంత్, చింతపురి మధు, కొండారి అంజన్నలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, యువత మద్యపానం, గంజాయి లాంటి దురాలవాట్లకు బానిసలు కాకుండా, సత్ప్రవర్తతో మెలగాలని, మంచిగా చదువుకొని జీవితంలో ఎదగాలని సూచించారు. బహిరంగ మద్యపానం చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లగురిజాల ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు భగవద్గీత పుస్తకాల పంపిణీ

**అంబర్ పేట,ఏప్రిల్, 19: (సమయం న్యూస్):** అంబర్ పేట ప్రేమ్ నగర్ లో ప్రతివారం నిర్వహించే హనుమాన్ చాలీసా పారాయణం శనివారము సాయంత్రం శ్రీ గోమాత ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారే బాలకృష్ణ నివాసం వద్ద ఏర్పాటు చేశారు. చిన్నారులందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం, శ్లోకాలు మరియు కీర్తనలు పాడి వినిపించారు. ఈ సందర్భంగా చిన్నారులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. హిందూ సాంప్రదాయాలను చిన్ననాటి నుంచే అలవర్చే విధంగా ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమాలు స్థానికులను ఎంతో ఆకర్షిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకుల్లో ఒకరైన వారే బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి వారము పిల్లలందరికీ భక్తిశ్రద్ధలతో నిర్వహించే కార్యక్రమానికి అన్ని సౌకర్యాలు సమకూరుస్తామన్నారు. అదేవిధంగా చిన్నారులకు అల్పాహారం కూడా అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వంజరి బాలకృష్ణ, శ్యామ్, భాను, చందు, రాజు, అజయ్, ఉదయ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## రుద్రూర్‌లో భూ భారతి కార్యక్రమం అధికారిక ప్రారంభం

*** కలెక్టర్ ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

రుద్రూర్ మండలం, ఏప్రిల్ 19, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), ఏసిపి శ్రీనివాస్ తదితరులతో కలిసి రుద్రూర్ మండలంలో భూ భారతి కార్యక్రమాన్ని శనివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు భూ భారతి ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశాలు, ప్రయోజనాలు, అమలు విధానాలపై సవివరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా భూసర్వే, రికార్డు స్పష్టత, డిజిటల్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ఉంది. గ్రామీణ ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాధికారి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 సమయం న్యూస్:** జిల్లాలోని చెన్నూరు పట్టణ మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ అధికారిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆరోపించారు. చెన్నూరు మున్సిపల్ కమిషనర్ వైఖరికి నిరసనగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు సంబంధించిన వాల్ రైటింగ్ పై మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో సున్నం వేసి తొలగించడం సరైనది కాదని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు వ్యతిరేకంగా మున్సిపల్ కార్యాలయంలో నినాదాలు చేస్తూ, కార్యాలయంలో బైఠాయించి, తక్షణమే మున్సిపల్ కమిషనర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్వి దశాబ్ది అఖండ శివనామ సప్తః కి డివిజన్ అధికారులను ఆహ్వానించిన వీరశైవ సమాస సభ్యులు






**బోధన్ పట్టణం, ఏప్రిల్ 19, సమయం న్యూస్:** బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివాలయంలో వీరశైవ సమాజ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుండి 27 వరకు అఖండ శివనామ సప్తః నిర్వహించడం జరుగుతుందని, బోధన్ డివిజన్ స్థాయి అధికారులను కలిసి వీరశైవ సమాజ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసిపి శ్రీనివాస్, ఎమ్మార్వో విట్టల్, మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ, సిఐలు వెంకటనారాయణ, విజయ్ బాబు, ఎస్సైలను కలిసి కరపత్రానందించి, ఆహ్వానించారు. తొలి రోజు నుండి ఆఖరి వరకు పరమ రస్య పారాయణము, షటస్థల బ్రహ్మ స్వామీజీల ప్రవచన, దివ్య ఆశీర్వచనాలు , భజనలు, సంకీర్తనలు జరుగునని కావున వీరశైవ సమాజ సద్భక్తులందరూ అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని సమాజ ప్రతినిధులు కోరారు.

## బాదేసిన బట్లర్..
# గుజరాత్ టైటాన్స్‌కు ఐదో విజయం



అహ్మదాబాద్: ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్) ఐదో విజయం అందుకుంది. సొంతగడ్డపై దిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన డీసీ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని గుజరాత్ 19.2 ఓవర్లలో ఛేదించింది. వన్‌డౌన్ బ్యాటర్ జోస్ బట్లర్ (97*; 54 బంతుల్లో 48 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సలు) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. ఓపెనర్ సాయి సుదర్శన్ (36; 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (43; 33 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సలు) రాణించాడు. చివరి ఓవర్‌లో గుజరాత్ విజయానికి 10 పరుగులు అవసరం కాగా.. రాహుల్ తెవాతియా (11*; 3 బంతుల్లో) వరుసగా సిక్స్, ఫోర్ కొట్టి మ్యాచ్‌ను ముగించాడు. ఏడు మ్యాచ్‌ల్లో దిల్లీకిది ఇది రెండో ఓటమి. ఐపీఎల్‌లో గుజరాత్‌కు ఇదే అత్యధిక విజయవంతమైన లక్ష్యఛేదన. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిల్లీ.. బ్యాటర్లలందరూ సమష్టిగా రాణించడంతో భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు అభిషేక్ పొరెల్ (18; 9 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), కరుణ్ నాయర్ (31; 18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలు) క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించారు. తర్వాత వచ్చిన కేఎల్ రాహుల్ (28; 14 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. అక్షర్ పటేల్ (38; 32 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సలు), ట్రిస్టన్ స్టబ్స్ (31; 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. చివర్లో అశుతోష్ శర్మ (37; 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సలు) విరుచుకుపడ్డాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ (4/41) అర్షద్ ఖాన్, సిరాజ్, ఇషాంత్ శర్మ, సాయి కిశోర్ ఒక్కో వికెట్ పడగొట్టారు.



## ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్‌కు
# అజారుద్దీన్ పేరు తొలగింపు

హైదరాబాద్: ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగించాలని అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య హెచ్‌సీఏను ఆదేశించారు. లార్డ్స్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్‌పై ఆయన ఇవాళ విచారణ చేపట్టారు. 'హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం చెల్లదు. ఇందులో విరుద్ధమైన ప్రయోజనాలున్నాయి' అని జస్టిస్ ఈశ్వరయ్య తీర్పునిచ్చారు. వెంటనే నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సీఏను ఆదేశించారు. టికెట్లపై ఇకనుంచి ఆపేరు ప్రస్తావన ఉండొద్దని తేల్చి చెప్పారు.

# SOCIAL LOOK

సామాజిక మాధ్యమాల వేదికగా సినీతారలు పంచుకున్న లేటెస్ట్ అప్‌డేట్స్..



థగ్‌లైఫ్ ప్రమోషన్స్‌లో మెరిసింది త్రిష



స్టైలిష్ దుస్తుల్లో మెరిసింది శ్రీముఖి



అనుపమ పరమేశ్వరన్



రాశీసింగ్, మంచులక్ష్మి, కేతికశర్మ తదితరులు

# సినిమా



## మృణాల్ బ్లూమింగ్

తెలుగు ప్రేక్షకులకు 'సీతారామం' చిత్రంతో చాలా దగ్గరైన మృణాల్ ఠాకూర్.. ఆ తర్వాత 'హాయ్ నాన్న' సినిమా ద్వారా మంచి గుర్తింపు పొందింది. షార్ట్ టైంలోనే సౌత్‌ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. మంచి విజయాలు వచ్చిన తర్వాత కూడా ఈ అమ్మడు తొందర పడకుండా నెమ్మదిగా కంటెంట్ ఉన్న మూవీలనే సెలెక్ట్ చేసుకుంటోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ 2, పూజా మేరీ జాన్ తో పాటు తెలుగులో అడివి శేష్ డెకాయిట్ లో మృణాల్ నటిస్తోంది. ఇక సినిమాల్లో వీలుచిక్కినప్పుడల్లా తన అందాలను బాగానే ఆరబోస్తూ ప్రేక్షకులకు మంచి కిక్ ను ఎక్కిస్తున్న ఈ బ్యూటీ.. సోషల్ మీడియాలో కూడా అదేస్థాయిలో రెచ్చిపోతూ వస్తుంది. తాజాగా ఈముద్దుగుమ్మ ఇన్‌స్టాలో షేర్‌చేసిన పిక్స్ నెట్టింటవైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలకు 'బ్లూమింగ్ ఇన్‌టు ఏ న్యూ సీజన్' అనే క్యాప్షన్ పెట్టిన మృణాల్.. వసంతాన్ని, కొత్త ప్రారంభం అంటూ అందమైన వివరణ ఇచ్చింది.



## నువ్వే మా సర్వస్వం

నందమూరి కల్యాణ్ రామ్ 'లక్ష్మీ కల్యాణం'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి తన అందం, గ్లామర్‌తో ఆకట్టుకున్న హీరోయిన్ కాజల్ అగర్వాల్. దాదాపు స్టార్ హీరోలందరితో జతకట్టి మెప్పించింది. ఇక కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే బిజినెస్ మ్యాన్ గౌతమ్ కిచ్లూను లవ్‌మ్యారేజ్‌చేసుకుంది. అలాగే బాబుకు కూడా జన్మనిచ్చింది. దీంతో కొన్నాళ్లు మూవీలకు గ్యాప్ ఇచ్చిన ఈబ్యూటీ 'సత్యభామ' చిత్రంతో మళ్లీ రీఎంట్రీ ఇచ్చింది. ఇటీవల 'సికిందర్'లోనూ అలరించింది. ప్రస్తుతం తెలుగులో కన్నప్ప సినిమాతో పాటు బాలీవుడ్‌లో ది ఇండియా స్టోరీ చిత్రంలో నటిస్తోంది. అటు పర్సనల్‌లైఫ్.. ఇటు సినీ జీవితాన్ని లీడ్‌చేస్తూ బిజీగా ఉంటుంది. ఇక నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఈభామ లేటెస్టుగా తన కొడుకుతో ఉన్న పిక్స్ షేర్‌చేసింది. ఈఫొటోలకు 'స్నాక్ నెగోషియేషన్స్ సీఈఓ, నిద్రవేళ ఆలస్యం చేసే మాస్టర్‌కు మూడో బర్త్‌డే విషెస్. నువ్వే మా సర్వస్వం. మా అల్లరి సుడిగాలి. మా ప్రపంచాన్ని అత్యంత ఉల్లాసంగా, హృదయాన్ని కరిగించే వ్యక్తి.. నేను నిన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నాను' అంటూ అని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.



## సో క్యూట్

'ఇప్పుడు కాక ఇంకెప్పుడు' మూవీతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన బ్యూటీ నువేక్ష. ఆ తర్వాత కిరణ్ అబ్బవరం నటించిన సెబాస్టియన్, అలాగే అతిథి దేవోభవ, స్నేహం చిత్రాలలోనూ తన నటనతో ఆకట్టుకుంది. బాలీవుడ్‌కి కూడా అడుగుపెట్టిన ఈ అందాల భామ, తన హిట్: ఫస్ట్ కేస్ సినిమాతో అక్కడ తన టాలెంట్‌ను పరిచయం చేసింది. అయితే సినిమాల సంగతి ఎలా ఉన్నా.. ఎప్పటికప్పుడు తన ఫొటో షూట్స్ ద్వారా సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న నువేక్ష.. మరోసారి ప్రేక్షకులను తన గ్లామర్‌తో మైమరిపిస్తోంది. తాజాగా వైట్ శారీలో తళుక్కున మెరిసిపోతోంది ఈ అమ్మడు.. కిల్లింగ్‌లుక్స్‌తో కుర్రాళ్ల మైండ్ బ్లాక్ చేస్తుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేసిన షేర్ చేసిన పిక్స్‌నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. తెల్లటి చీరలో నువేక్ష ఆసమ్, సో క్యూట్, బ్యూటీఫుల్ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్‌చేస్తున్నారు.



## పుష్ప2 పాటకు కేజ్రీవాల్ డ్యాన్స్

ఎప్పుడూ రాజకీయాలతో బిజీగా ఉండే ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ డ్యాన్స్ చేశారు. తన కూతురు ఎంగేజ్‌మెంట్ వేడుకల్లో పాల్గొన్న ఆయన... తన భార్య సునీతా కేజ్రీవాల్ తో కలిసి అల్లు అర్జున్ బ్లాక్ బస్టర్ సినిమా పుష్ప 2 లోని అంగారో కా అంబర్ సా పాటకు స్టెప్పులేశారు. సోషల్ మీడియాలో డ్యాన్స్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.